జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 2-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 88 పేజీలు: 8 వెల : రూ.7

# వసూల్.. రాజా



* డీపీ మార్చాలన్నా.. స్తంభం వేయాలన్నా.. మీటర్లు బిగించాలన్నా ఆయన చెప్పిందే రేటు
* ప్రైవేట్ వ్యక్తులతో పనులు
* రెగ్యులర్ సిబ్బందిపై పెత్తనం
* యూనియన్ పేరు చెప్పుకొని దందాలు
* గతంలో కౌన్సిలర్‌తో గొడవ
* రాజకీయ నేతలతో సత్సంబంధాలు
* ఉన్నతాధికారులతో అండతో ఆగడాలు
* బాగానే కూడబెట్టుకున్న ఆస్తులు
* ట్రాన్స్‌ఫరే కదా.. ఇంకేమవుతుందని తోటివారితో వాదన
* 'కదలడు.. వదలడు' నిజమేనంటున్న విద్యుత్ సిబ్బంది
* విచారణ చేస్తున్నామన్న విద్యుత్ శాఖ ఎస్ఈ

**శ్రీకాకుళం, ఆగస్టు 1 (వార్త):** 25 ఏళ్లుగా పలాసను వీడని లైన్ ఇన్‌స్పెక్టర్ రాజారావుపై వచ్చిన 'కదలడు.. వదలడు' కథనం విద్యుత్ శాఖలో ప్రకంపనలు రేపింది. ఒకేచోట ఇన్నేళ్లు ఎలా ఉన్నాడబ్బా.. అతని వెనుక ఎవరున్నారు.. ఆ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారా.. రాజకీయ నాయకులు ఉన్నారా.. అని అందరిలోనూ ఇదే చర్చ సాగింది. ఎంతోమందిని మేనేజ్ చేస్తే తప్ప ఒకేచోట్ల ఇన్నేళ్లు ఎలా తిష్ట వేస్తాడు.. రాజా దిగ్రేట్ అంటూనే ఆ రహస్యం మాకు చెబితే బాగున్ను అని కొందరు వ్యంగ్యంగా మాట్లాడుకుంటున్నారు. ఏ ప్రభుత్వం వస్తే ఆ నాయకులకు సాష్టాంగపడిపోతాడని.. యూనియన్ ముసుగులో అదిరించి.. బెదిరించి.. ఉన్నతాధికారులను తమవైపు లాక్కుంటాడని పలాసలోని విద్యుత్ శాఖ సిబ్బంది కొందరు గుసగుసలాడుకుంటున్నారు. స్థాయి లైన్ ఇన్‌స్పెక్టర్ అయినా ఆయన టీవీ చూస్తుంటే.. పెద్దాఫీసర్‌లా పోజుకొడుతుంటాడని అతడిని దగ్గర నుంచి చూసిన అంటున్న మాటలివి. అతగాడిపై 'కదలడు.. వదలడు' వార్త రాగానే హడలిపోతూనే.. బయటకు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఏం అవుతుంది.. ట్రాన్స్‌ఫరే కాదా.. ఎక్కడికైనా వెళ్లిపోతా.. అంటూ ప్రగల్భాలు పలుకుతున్నాడట. మరోపక్క బదిలీ కాకుండా అధికార పార్టీ నేతలు, ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారుల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు కూడా చేస్తున్నాడు.

## ఆయన చెప్పిందే రేటు..

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ రోజురోజుకూ విస్తరిస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా బాగా పెరిగింది. అపార్టుమెంట్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. దీనికి తగ్గట్టుగానే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు బిగించాల్సివుంది. డీపీ మార్చాలన్నా.. స్తంభం వేయాలన్నా.. మీటర్లు బిగించాలన్నా రాజా బాబు చెప్పిందే రేటు. రెగ్యులర్ సిబ్బందిని పక్కన పెట్టి ప్రైవేట్ వ్యక్తులతో బిగిస్తుంటాడు. ఆయన ఎంత చెబితే అంత ఇవ్వాల్సిందే. లేకుంటే నెలల తరబడి ఆలస్యం చేస్తుంటాడు. రెగ్యులర్ సిబ్బంది తన మాట వినకపోతే వినియోగదారులతో కంప్లయింట్లు పెట్టిస్తుండడంతో మనకెందుకురా గొడవ అని వారు సైతం మౌనం దాలుస్తున్నారు. కార్యాలయంలో ఏఈ, డీఈ ఉన్నా.. మనోడిదే హవా.. అందుకే అందరూ రాజా దిగ్రేట్ అంటుంటారు. జీడి పరిశ్రమ యజమానులతో ఎక్కువగా మనోడు టచ్‌లో ఉంటాడట. గత ప్రభుత్వంలో మనోడికి, ఓ కౌన్సిలర్‌కు గట్టిగానే గొడవ జరిగింది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయికి వెళ్లింది. అప్పట్లో అధికార పార్టీకి చెందిన నేత వారిద్దరికి సర్దిచెప్పి గొడవను సద్దుమణిగేలా చూశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీకి చెందిన వారికి సంబంధించి కనెక్షన్లు కూడా తొలగించేందుకు మనోడు వెనుకాడలేదని కొందరు బాహాటంగా ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. ఇతగాడిపై ప్రస్తుత టీడీపీ నాయకులు గుర్రుగానే ఉన్నారు. దీంతో మనోడు వారిని జో కొట్టే పనిలో నిమగ్నమయ్యాడు.

## ఆస్తులు కూడా బాగానే...

లైన్‌మేన్ నుంచి లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఒకేచోట సుమారు 25 ఏళ్లపాటు పాతుకుపోయిన ఈ వ్యక్తి ఆస్తులు కూడా బాగానే కూడబెట్టుకున్నాడని తోటి ఉద్యోగులే చెబుతుంటారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో విద్యుత్ సమస్య వస్తే ఈయనకు ప్రజాప్రతినిధులు ఫోన్ చేయాల్సిందే. అయితే ఆయన మాత్రం డ్యూటీకి వెళ్లడు. అనుచరులతో చేయిస్తూ ఇతగాడు పబ్బం గడుపుకుంటున్నాడన్న విమర్శలు ఉన్నాయి. ఇతగాడిపై వస్తున్న ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ అధికారులు కూడా ఓ కన్నేశారు.

## విచారణకు ఆదేశించాం..

25 ఏళ్ల పాటు ఒకేచోట పాతుకుపోయిన రాజా బాబుపై విద్యుత్ శాఖ ఎస్ఈ కృష్ణమూర్తిని 'వార్త' ప్రతినిధులు సంప్రదించారు. కదలడు.. వదలడు కథనం చదివానని, లైన్ ఇన్‌స్పెక్టర్‌పై విచారణకు ఆదేశించామన్నారు. నివేదిక వచ్చిన తర్వాత తగు చర్యలు చేపడతామన్నారు.

**(యూనియన్ పేరు చెప్పుకొని దందా చేస్తున్న రాజా దిగ్రేట్ పై మరికొద్ది రోజుల్లో బాధితులు ఇచ్చిన సాక్ష్యాలతో మరో కథనం..)**

# ఊరు వాడా.. పింఛన్ల జాతర

* ఉదయం ఏడు గంటలకే 89 శాతం పంపిణీ
* పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు, అధికారులు



**టెక్కలి, ఆగస్టు 1 (వార్త):** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గురువారం ఉదయం పండగ వాతావరణంలో నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు ఎమ్మెల్యేలు, అధికారులు, సచివాలయ సిబ్బంది జిల్లావ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేశారు. గురువారం ఒక్కరోజే 89 శాతం మందికి పింఛన్లు అందజేశారు. టెక్కలిలో మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు పింఛన్లు పంపిణీ చేసే ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు దక్కుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక జాతర ను తలపించే రీతిలో పింఛన్లు పండగ జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో దారుణంగా ఉందని, అయినా ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలు అన్నీ విడతలవారీగా అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో నేడు 64 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని. త్వరలో అర్హులైన వారిని గుర్తించి కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుదలకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నామని.. ఈ నెల ఏడవ తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశం లో మత్స్యకారులు ఆందోళన చెందుతున్న 217 జీఓ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.




పుట్టిన రోజు శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరులు, ఆప్త మిత్రుడు,
టీడీపీ యువనేత
దుబాకుల రాజేష్‌కు..
జన్మదిన శుభాకాంక్షలు
మిత్రులు, శ్రేయోభిలాషులు


జన్మదిన శుభాకాంక్షలు
బాల్యం నుండి నేటి వరకు మా వెంటే ఉండి
ప్రతి అడుగులో మాతో కలిసి ఉన్న మిత్రమా..
మంచికి మారుపేరుగా ఉన్న నీవు
మరిన్నిఉన్నత శిఖరాలు అధిరోహించాలి ఆశిస్తూ
మా మిత్రుడు దుబకుల రాజేష్ కు
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
తెలుపుకుంటూ..
నీ ప్రియమైన స్నేహితులు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**హిరమండలం, ఆగస్టు1 (వార్త):** హిరమండలం సబ్ స్టేషన్ పరిధిలో గులుమూరు ఫీడర్‌కు చెందిన గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జి.శంకరరావు తెలిపారు. దుర్భాలాపురం, కొండ రాగోలు, గులుమూరు, శాస్త్రులపేట గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

## 8న పాఠశాలల యాజమాన్య కమిటీ ఎంపిక

**హిరమండలం, ఆగస్టు1 (వార్త):** పాఠశాలల యాజమాన్య (ఎస్ఎంసి) కమిటీ ఎంపిక ఈనెల 8న చేయనున్నట్లు మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు చెప్పారు. గురువారం మండలంలో పలు పాఠశాలల్లో ఎన్నికల నోటిఫికేషన్ జాబితాతో పాటు విద్యార్థుల జాబితాను ప్రచురించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఈ నెల ఐదో తేదిన ప్రచురించిన జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా స్వీకరించటం జరుగుతుందని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అనంతరం ఈ నెల 8న విద్యార్థుల తల్లిదండ్రులతో నూతన కమిటీ ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఎటువంటి రాజ కీయాలకు తావివ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని ఆయన సూచించారు.

# టెక్కలి జిల్లా ఆస్పత్రిలో ఫిర్యాదుల పెట్టెలు

*** ప్రతి ఫిర్యాదును నేనే పరిశీలిస్తా * ఇకనుంచి నిర్భయంగా ఆసుపత్రిపై ఫిర్యాదులు చేయండి * మరో సమావేశంలోగా డాక్టర్ల తీరులో మార్పు రాకపోతే సహించేది లేదు * కుక్క కాటుక కూడా రెఫర్ చేయడమేంటి * స్కానింగ్ సెంటర్‌కు జనరేటర్ ఏర్పాటు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం * ఆసుపత్రిలో ప్రసవాలు తగ్గడంపై మంత్రి అచ్చెన్న సీరియస్ * మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన తెలుగు తమ్ముళ్లు * ఐదేళ్ల తర్వాత మొట్టమొదటిసారిగా ఆసుపత్రిపై సమీక్ష**

**టెక్కలి, ఆగస్టు1 (వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు టెక్కలి నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోయేందుకు ఏర్పాటుచేసిన జిల్లా ఆసుపత్రిపై నిత్యం విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టి సారించారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిపి ఆసుపత్రి సలహా, అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఫిర్యాదులు పెట్టి ఏర్పాటు చేసి ఆసుపత్రిని గాడిలో పెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. ఇకనుంచి ఈ ఆస్పత్రిలో వైద్యుల పనితీరు సమస్యలు ఇతర ఏ అంశాలపైన అయినా ఫిర్యాదుల్ని పెట్టెలో వేయాలంటూ సూచించారు. ఆకస్మాత్తుగా ఆసుపత్రిని తనిఖీ చేసి ఫిర్యాదులు పరిశీలించి డాక్టర్లను గాడిలో పెడతానంటూ హెచ్చరించారు. ఆసుపత్రి ఆవరణలో డ్యూటీ చార్ట్‌ను కచ్చితంగా ప్రదర్శించాలని తెలిపారు. కుక్క కాటుకు కూడా శ్రీకాకుళం ఎందుకు రెఫర్ చేస్తున్నారని వైద్యులని ప్రశ్నించారు. ప్రైవేటు ప్రాక్టీస్‌పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయడానికి ఎందుకు ఉండడం లేదన్నారు. ఎవరికైనా ఇక్కడ పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్లిపోవచ్చన్నారు. ఆసుపత్రిలో బెడ్ సీట్లు మందులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని నెలకు ఎంత నిధులు కావాలో చెప్పాలన్నారు. నెలకు 10 లక్షల రూపాయలు మందులకు సరిపోతాయని వైద్యులు బదులిచ్చారు.




మరుగుదొడ్ల శానిటేషన్‌పై దృష్టి సారించాలని సూపరింటెండెంట్ బొడ్డేపల్లి సూర్యారావుకు మంత్రి ఆదేశించారు.. వారంరోజుల్లో వచ్చి మరోసారి ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వార్డులన్నీ శుభ్రంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో మంచినీటి కొరత ఉందని సిబ్బంది తెలియజేయగా, నియోజకవర్గానికి ఇంటింటికీ తాగు నీరు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఆసుపత్రికి కూడా కావలసిన మంచినీరును అందించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు మంత్రి ఆదేశించారు. గతంలో కంటే డెలివరీలు ఎందుకు తగ్గాయని గైనకాలజిస్ట్ జ్ఞాన ప్రసన్నకు మంత్రి ప్రశ్నించగా మత్తు డాక్టర్ లేకపోవడంతో డెలివరీలు చేయలేకపోతున్నామని ఆమె బదులిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు వారాలకోసారి సమీక్షిస్తామని, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందేలా చూస్తామన్నారు.



బెడ్ షీట్లు ఆసుపత్రి నిధుల నుండి కొనడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బొడ్డేపల్లి సూర్యారావు ఆదేశించారు. ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్టులు ప్రతిపాదనలకు సిద్ధం చేసి పంపించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రాంతీయ అధికారి డి.జయలక్ష్మి, నాయకులు కింజరాపు హరి వరప్రసాద్, ఎల్ఎల్ నాయుడు, కణితి కిరణ్, బగాది శేషగిరిరావు, పినకాన అజయ్ కుమార్, కోల లవకుమార్, కోల కామేశ్వరరావు పోలాకి చంద్రశేఖర్, ముదుదాన ఆనందరావు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన తెలుగు తమ్ముళ్లు

కోట్లాది రూపాయలు పెట్టి ఆసుపత్రి నిర్మించిన కనీసం రెండు లక్షల రూపాయలు విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్‌ను గత ఐదు సంవత్సరాలుగా ఏర్పాటు చేయలేని దుస్థితిపై మంత్రి సమీక్ష చేసినప్పుడు టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉగాది శేషగిరిరావు స్పందిస్తూ మినరల్ వాటర్ ప్లాంట్‌ను టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ తరఫున ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు అలాగే బాలింతల కోసం కనీసం వేడి నీరు లేకపోవడంతో గీజర్లు కూడా బాలింతల వార్డులో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆసుపత్రిలో కుర్చీలు, ఫ్యాన్లు తదితర చిన్న చిన్న సౌకర్యాలు కల్పనకు తెలుగు తమ్ముళ్లు ముందుకు రావాలని అచ్చన్న పిలుపుని స్పందిస్తూ చాలామంది కుర్చీలు ఫ్యాన్లు అందజేయడానికి ముందుకు వచ్చారు. టెక్కలి జనసేన పార్టీ తరఫున అట్టాడ కిరణ్ పది ఫ్యాన్లను అక్కడికక్కడే అందజేశారు.

## అదనపు డీఎంహెచ్‌వోకు అభినందన

**జలుమూరు, ఆగస్టు 1 (వార్త):** జిల్లా అదనపు డీఎంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన జలుమూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌ను జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యసిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. జిల్లా లెప్రసీ, క్షయ, ఎయిడ్స్, విభాగాలకు ప్రోగ్రాం అధికారిగా ఉత్తమ సేవలు అందించారని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సీహెచ్ పద్మావతి, చినరాజులు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజ అభివృద్ధి

*** నేటి విద్యార్థులే భవిష్యత్ నిర్మాతలు * చదువుల్లో రాణించండి ఉన్నత శిఖరాలు అధిరోహించండి * నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**నరసన్నపేట, ఆగస్టు1 (వార్త):** విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ, విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, నరసన్నపేటలో ఏర్పాటు చేసిన ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలనీ, ప్రతీఒక్కరూ ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అకాడమీ పుస్తకాలు చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తోన్న ప్రయత్నంలో భాగంగా ఉచిత పుస్తకాలు, నోట్సులు, బ్యాగు సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలో ఇతర విషయాలపై దృష్టి సారించకుండా చదువుపైనే మనసు లగ్నం చేయాలనీ ప్రిన్సిపాల్ సురవరపు సత్యనారాయణ సూచించారు. కళాశాల క్రీడా ప్రాంగణం




మరమ్మతులు, సంక్షేమ వసతి గృహాల్లో సీట్ల కొరత విషయాలపై బోటనీ అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనీ బగ్గు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ వదనగిరి, అధ్యాపకులు డాక్టర్ మల్లేశు, జి.శాంతారావు, ఆనందరావు, లక్ష్మీ నారాయణ, హరిప్రసాద్, రాంప్రసాద్, రవి, కృష్ణవేణి, రూపవతి, కే.హరిప్రసాద్, మొదలవలస ఈశ్వరరావు ఎంఈఓలు యు.శాంతారావు, పి.దాలినాయుడు, ఎన్.డీ.ఏ. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యాభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**మందస, ఆగస్టు 1 (వార్త):** విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా అన్నారు. మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యాభివృద్ధి అంటే.. రంగులు, పబ్లిసిటీ పిచ్చి కాదని, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచి, సృజనాత్మకత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సామర్థ్యం పెంచి మంచి ఫలితాలకు కృషి చేయాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. స్టూడెంట్స్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బావన దుర్యోధన, పీరుకట్ల విఠల్రావు, కొర్ల కన్నారావు, దాసరి తాతారావు, గుంట పున్నయ్య, నవీన్ కుమార్, లబ్బ రుద్రయ్య, మెట్ట మహేశ్వరరావు, ప్రిన్సిపల్ బి.తేజేశ్వరరావు, అధ్యాపకులు చింతాడ శరత్ బాబు, బొడ్డు ప్రవీణ్ కుమార్, గురుగుబెల్లి రమణ మూర్తి, గువ్వాడ లక్ష్మీనారాయణ, దేవరశెట్టి మార్కండేయులు, గార పాపారావు, రేగి కృపారావు, కొల్లి పురుషోత్తం, జగన్నాథబెహరా తదితరులు పాల్గొన్నారు.

## పలాస తహాశీల్దార్‌గా సత్యం

**పలాస, ఆగస్టు 1(వార్త):** పలాస మండల తహాశీల్దార్‌గా సత్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో జలుమూరు మండల తహాశీల్దార్‌గా విధులు నిర్వహించేవారు. ఇక్కడ తహాశీల్దార్‌గా పనిచేసిన ఎస్.ఎస్.వి.ఎస్ నాయుడుకు బదిలీ అయింది. ప్రస్తుతం తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## నరసన్నపేట తహాశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

**నరసన్నపేట, ఆగస్టు1 (వార్త):** నరసన్నపేట తహాశీల్దార్‌గా నియమితులైన టి. సత్యనారాయణ గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ క్రమంలో స్థానిక వీఆర్వో సంఘ ప్రతినిధులు ఆయనను సత్కరించారు. తాను అనకాపల్లి జిల్లా వడ్డాది మాడుగుల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చానని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




**పలాస, ఆగస్టు 1(వార్త):** ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షిద్దామని గ్రీన్ ఆర్మీ సభ్యులు కోరారు. బేసి రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రీన్ ఆర్మీ వారి ఆధ్వర్యంలో కదంబ, చెర్రీ, బాదం, ఇతర నీడనిచ్చే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ మాట్లాడుతూ చెట్లను కొట్టేయడం వల్ల వాతావరణంలో సమతుల్యత దెబ్బతింటుందన్నారు. మొక్కలు విరివిగా నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర రావు పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు జన్మదిన సందర్భంగా మొక్కను నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరాజ్, బివి రమణ, జి.ప్రకాష్ రావు, బ్రహ్మానంద పాత్రో, రాజేంద్ర పండా, ఎం.శంకర్రావు పి.రాజు, డి.చంద్రశేఖర్, పద్మావతి రామస్వామి, టీ.మాధవరావు, ఎస్.సుబ్రహ్మణ్యం, బి.నర్సమ్మ, భావన్ రెడ్డి, శోభ, గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకల హేమసుందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడిన మహిళకు గాయాలు

**జలుమూరు, ఆగస్టు 1 (వార్త):** తిలారు రైల్వే స్టేషన్లో ట్రైన్ ఎక్కుతూ మహిళ జారిపడి తీవ్ర గాయాలు పాలయ్యింది. బెహరా సంతోషి విశాఖపట్నం వెళ్లేందుకు తిలారు రైల్వే స్టేషన్‌కు గురువారం చేరుకుంది. బ్రహ్మపురి ప్యాసింజర్ సర్వీస్ ఎక్కుతుండగా రైలు కదలడంతో ఆమె కాలుజారి కిందపడింది. దీంతో ఆమె కాలు నుజ్జునుజ్జు అయింది. వెంటనే ఆమెకు 108 వాహనంలో శ్రీకాకుళం తరలించారు.

## భవిత కేంద్రం పరిశీలన

**నరసన్నపేట, ఆగస్టు1 (వార్త):** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని ఎంఈఓ పేడాడ దాలినాయుడు గురువారం సందర్శించారు. దివ్యాంగులకు ఇస్తున్న భోజన తదితర వసతులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు మానసికంగా భరోసా కల్పించడంతోపాటు చదువు పట్ల శ్రద్ధ కలిగేలా చూడాలని సూచించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బాబాకు ఎంజీఆర్ పూజలు


**మెళియాపుట్టి, ఆగస్టు 1 (వార్త):** మండల కేంద్రంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేసేందుకు రూ.20వేలు ఆర్థిక అందజేశారు. మందిరం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఆయన వెంట ఆలయ ట్రస్టీ ప్రసాదరావు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమానికి..

# కూటమి ప్రభుత్వం పెద్దపీట

*** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష * హరిపురంలో పింఛన్ల పంపిణీ**

**మందస, ఆగస్టు 1 (వార్త):** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం హరిపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కాగా, బాలిగాంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పలాస ఆర్డీఓ భరతనాయక్, ఎంపీడీవో అరసాడ రఘుపతిరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీ మొదటి రోజు 98 శాతం పూర్తి చేసినట్టు ఎంపీడీఓ రఘుపతిరావు చెప్పారు.





## పలు కుటుంబాలకు జడ్పీటీసీ పరామర్శ

**జలుమూరు, ఆగస్టు 1 (వార్త):** కరకవలస గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బొంగు గోవిందరావును పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య గురువారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, జేసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు మొజ్జాడ శ్యామలరావు, వైసీపీ నాయకులు సేపాన మోహన్‌రావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్ రావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, దాము మన్మధరావు, కోన దాము, సేపాన వేణు, సంజీవరావు, బసవ రమణ మూర్తి, ఎంపీటీసీ కరుకోల హరిప్రసాద్, నగిరి కటకం సర్పంచ్ పంచి రెడ్డి రాజారావు ఉన్నారు.

**పోలాకి:** వనవిష్ణుపురం గ్రామంలో ఇటీవల కంటి ఆపరేషన్ చేసుకున్న పాలిన క్రిష్ణమూర్తి కుటుంబాన్ని, డొక్కిరి రాజులు కుటుంబాన్ని పోలాకి జడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు, జిల్లా బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు చింతాడ ఉమామహేశ్వరరావు, జేసిఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, యువజన విభాగం అధ్యక్షుడు రెంటికోట త్రినాధరావు, జలుమూరు వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, నరసన్నపేట పట్టణ యోజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, వన విష్ణుపురం పంచాయతీ ఉప సర్పంచ్ పాలిన అప్పన్న, స్థానిక వైసిపి నాయకులు పాలిన నగేష్, చిట్టిబాబు, కూన ఢిల్లీశ్వర రావు, నర్సింగ్ యాదవ్, మోహన్ పాల్గొన్నారు.

**సారవకోట:** వెంకటాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రెడ్డి రాములు కుటుంబాన్ని పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గునుపురం రామారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు గెల్లంకి వెంకట రావు, సర్పంచులు పల్లి కృష్ణయ్య బాడాన కృష్ణారావు, మాజీ సర్పంచ్ కోరాడ అప్పయ్య నరసన్నపేట పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, సర్పంచ్ కొండాల బాబురావు, వైసీపీ నాయకులు కత్తిరి అప్పలనాయుడు, మట్ట జగన్, యాళ్ల వెంకట రమణయ్య, ఢిల్లేశ్వర్ రావు, ఎడ్ల రంగారావు జుత్తు శ్రీనివాస్ ఉన్నారు.

## శ్రీముఖలింగేశ్వరుని సన్నిధిలో తహశీల్దార్


**జలుమూరు, ఆగస్టు1 (వార్త):** జలుమూరు తహశీల్దార్‌గా లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖలింగేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు తహశీల్దార్ ఆలయంలోకి తీసుకువెళ్లి పూజలు చేయించారు.

## పిచ్చికుక్క దాడిలో ఆరుగురికి గాయాలు

**నరసన్నపేట, ఆగస్టు1 (వార్త):** కంబకాయ గ్రామంలో గురువారం ఉదయం ఆరుగురిపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. కుక్కగాటుకు గురైన వారికి నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబీకులు చేర్చారు. పిచ్చికుక్క ఎవరిమీద దాడి చేస్తుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.

## నౌపడ జూనియర్ కళాశాలలో పుస్తకాలు పంపిణీ

**సంతబొమ్మాళి, ఆగస్టు 1 (వార్త):** నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు అందించారు. పుస్తకాలను మండల టీడీపీ నాయకులు చేతుల మీదుగా కళాశాలలో 271 మంది విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దీనిపై దృష్టి పెట్టి హామీ నెరవేర్చారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు, టీడీపీ నాయకులు జీరు భీమారావు, సుగ్గు శాంతి స్వరూపరెడ్డి, కర్రి విష్ణుమూర్తి, వాడరేవు కృష్ణారావు, మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, పుక్కళ్ల శ్రీనివాసరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీలో టీడీపీ నేతలు

**పలాస, ఆగస్టు1 (వార్త):** పలాస మున్సిపాలిటీలో 31వ వార్డులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు ఆధ్వర్యంలో ఇంచార్జి కొరికాన శంకర్ రావు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.శంకర్రావు, గాలి కృష్ణారావు, బండ నాగ రాజు, కామేషు, గురిటి సూర్యనారాయణ, తంగుడు కిరణ్, అంబటి సింహాచలం పాల్గొన్నారు.



## మబుగాంలో పింఛన్ల పంపిణీ

**పోలాకి, ఆగస్టు 1 (వార్త):** పోలాకి మండలం మబుగాం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను గురువారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో రూ. 4వేలకు పెంచి పంపిణీ చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పాల్గొన్నారు. టీడీపీ నరసన్నపేట మీడియా కన్వీనర్ బగ్గు అర్చన గురువారం పోలాకి మండలం మగతపాడు పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేశారు.

**సారవకోట:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోందని తహశీల్దార్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఉదయం సారవకోట మండలంలోని పలు పంచాయతీల లో చేపట్టిన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. అలాగే ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణమూర్తితో కలిసి సారవకోటలో పింఛన్లు పంపిణీ చేశారు.




## చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

**గార, ఆగస్టు1 (వార్త):** పింఛన్లు విషయమై ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన మాటను సీఎం అయిన తర్వాత నిలబెట్టుకున్నారని టీడీపీ నాయకులు అన్నారు. గురువారం కళింగపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దపల్లి పేట, చిన్న పల్లిపేట, వి‌ఎఫ్ఆర్ కాలనీ, తాన్సాహెబ్ పేట, నగరాలపేట, శిల గాం గ్రామాలలో సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పొట్నూరు కృష్ణమూర్తి, తమ్మిన రాజు, తాళ్లూరి శివ నరసింహ ప్రసాద్ మాస్టారు, మందుల అన్నాజీరావు, ఏఎంసీ డైరెక్టర్ పొట్నూరు వైకుంఠరావు, మజ్జి వెంకటరమణ, బాయన అప్పారావు, మజ్జి సింహాద్రి, గ్రామ సచివాలయ సెక్రెటరీ కిషోర్ కుమార్, లోకేష్, లక్ష్మీనారాయణ, బిల్ కలెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మెళియాపుట్టి, ఆగస్టు1 (వార్త):** మెళియాపుట్టి మండల కేంద్రంలో గురువారం పింఛనుదారులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు అంద జేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

**జలుమూరు, ఆగస్టు 1 (వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో సర్పంచ్ టి.సతీష్, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చల్లవానిపేట సర్పంచ్ రామచంద్రరావు, కరకవలస కూటమి ప్రతినిధి గురుబెల్లి రమణ, జలుమురు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతలను విస్మరించిన సచివాలయ సిబ్బంది

**బూర్జ, ఆగస్టు 1 (వార్త):** పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతినెలా ఒకటోతేదీన స్థానిక నేతలను మమేకం చేస్తూ సచివాలయ సిబ్బంది ప్రతీ గడపకూ వెళ్ళి పంపిణీ చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి సూచనలను రాష్ట్రమంతా పాటిస్తున్నప్పటికీ మండలంలోని చీడివలస సచివాలయ సిబ్బంది మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరించారు. గురువారం స్థానిక నేతలకు తెలియజేయకుండా చీడివలస, గంగమ్మపేట గ్రామాలలో పించన్ల పంపిణీ చేపట్టారు. అలాగే ఉదయం 7.30 గంటలైనా సచివాలయం సిబ్బంది గ్రామానికి చేరాకపోవడంతో పింఛను దారులు పొలం పనులకు వెళ్లకుండా వారి కోసం ఎదురుచూవారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిళ్ళా కన్నన్నాయుడు మండల ప్రజాపరిషత్ అధికారి యు.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్ళారు. ఎంపీడీవో స్పందించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినట్టైతే ఎవరినీ ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## వ్యాపారులకు అండగా ఉంటా

**వజ్రపుకొత్తూరు, ఆగస్టు 1 (వార్త):** వ్యాపారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం రాత్రి పూండిలో వర్తక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో మాజీ సర్పంచ్ సీపాన గోపి, పూండివర్తక సంఘాల ప్రతినిధులు శనాపతి మురళీ, కొంచాడ నూకరాజు, దున్న రమేష్, కెంగువ రాంబాబు, గొర్లె గణేష్, కొంచాడ ధర్మారావు, శనాపతి రమణ, కొంచాడ వెంకటరావు, కొంచాడ గోవింద, కొంచాడ శేఖర్, శనాపతి సతీష్, మాడుగుల లక్ష్మణ, ఉత్తరాల బాలరాజు, గజరాజు జగది, సైని బాలాజీ, రెయ్యి అప్పారావు, తంగుడు రాజు, రాము, వెంకట్రావు మాస్టారు, బృందా ఉన్నారు.

# పల్లె ఘొల్లుమంది

* ఒకే కుటుంబంలో ఇద్దరు మృతితో విషాదఛాయలు
* అనాథగా మారిన ఓ గిరిజన కుటుంబం

**మందస, ఆగస్టు 1 (వార్త):** వారిది కష్టపడే మనస్తత్వం.. ఉన్న చోట ఉపాధిలేక ఇతర ప్రాంతాలకు వలస పోయారు. అంతా ఒకే చోట పని చేసి, కుటుంబాన్ని పోషించుకుందామని ఆశించారు. కానీ.. విధి వక్రీకరించింది. ప్రమాదం రూపంలో ఇద్దర్నీ బలిగొంది. ఆ కుటుంబాన్ని అనాథగా మార్చేసింది. వివరాలిలా ఉన్నాయి. మందస మండలంలోని కుడుమాసాయి అనే గిరిజన గ్రామానికి చెందిన సవర వెంకటేశ్, అరియాని, సవర జీవన్రావులు తణుకులోని ఓ హోటల్లో పని చేస్తున్నారు. వెంకటేశ్కు వివాహం కాగా, వారికి నాలుగేళ్ల హరిణివర్ష అనే చిన్నారి ఉంది. నలుగురు కూడా తణుకులోనే ఉంటున్నారు. తల్లిదండ్రులతో పాటు నా అనేవారు ఎవ్వరూ లేకపోవడంతో నలుగురు వలస జీవులుగా జీవనం సాగిస్తున్నారు. ఇంటికి వస్తామని నిర్ణయించుకుని, బస్సో, రైలో ఆశ్రయిస్తే సమయం వృథా అవుతుందని ద్విచక్రవాహనంపై తణుకు నుంచి స్వగ్రామం బయలు దేరారు. పైడిభీమవరం చేరేసరికి చీకటి పడింది. ఏమయ్యిందో, ఏమో కానీ ద్విచక్రవాహనం ఒక్కసారిగా డివైడర్ను ఢీకొనడంతో రోడ్డుపై పడిన అరియాని(27) అక్కడికక్కడే మరణించగా, ఫ్లైఓవర్ మీద నుంచి కిందకు పడి జీవన్రావు(21) కూడా



అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు చేరుకుని, సహాయ చర్యలు అందించగా, అప్పటికే వారిద్దరూ మరణించినట్టు నిర్ధారించారు. జన్మభూమి ఉపాధి ఇవ్వకపోవడంతో వలస వెళ్లి బతుకుతున్న ఆ కుటుంబంతో విధి ఆటలాడుకుంది. భార్య, తమ్ముడు మరణించడంతో అన్నయ్య వెంకటేశ్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. అనంతలోకాలకు వెళ్లిన తల్లి ఇకరాదని తెలియని ఆ చిన్నారి హరిణివర్ష.. అమ్మ ఎక్కడకు వెళ్లిందని అడుగుతుండడంతో చూపరులు కన్నీటి పర్యవంతమయ్యారు. పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలకు కుడుమాసాయి గ్రామానికి మృతదేహాలు చేరుకోవడంతో గిరిజనులంతా ఘొల్లుమన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు ఒకే సమయంలో మరణించడంతో వారంతా జీర్ణించుకోలేకపోయారు. ఊరు, ఊరంతా కడసారి అరియాని, జీవన్రావులను చూడడానికి వెళ్లి, దుఃఖించారు. గిరిజన సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎవరినీ కదిలించినా.. ఈ విషాదమే వారి ముఖాల్లో కనిపించింది. పేదరికానికి చెందిన ఆ గిరిజన కుటుంబంలో ఇద్దర్నీ మృత్యువు వెంటాడి, మరీ బలి తీసుకోవడంతో స్థానికులు కన్నీటి పర్యవంతమవుతున్నారు.



## విద్యార్థులకు కంటి పరీక్షలు

**సంతబొమ్మాళి, ఆగస్టు1 (వార్త):** దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా నివారణ సంస్థ సౌజన్యంతో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జే చిన్నవాడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏడాదికోసారి తప్పనిసరిగా కంటిపరీక్షలు చేసుకోవాలని, దృష్టిలోపం ఉన్న విద్యార్థులలో మెరుగైన చూపుకు అవసరమైన కంటిఅద్దాలు సూచించినట్లయితే తప్పనిసరిగా ప్రతినిత్యం ధరించాలి అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి సుధీర్ మాట్లాడుతూ ముందస్తు కంటిపరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దృష్టిలోపం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి సరిచేయడం వలన శాశ్వత అంధత్వానికి గురికాకుండా కంటి చూపును కాపాడవచ్చని అన్నారు. పిల్లల ప్రాథమికంగా విటమిన్ ఎ లోపం, మెల్లకన్ను పుట్టుకతో వచ్చిన కంటి సమస్యలు వంటివి ఈ పరీక్షల్లో నిర్ధారించవచ్చని తెలిపారు. విద్యార్థులు మెరుగైన కంటి చూపు కొరకు సరైన వెలుతురు, గాలి ఉన్నచోట చదువుకుంటూ సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్కె దాస్ సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 13 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ఉచిత కళ్లద్దాల కొరకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం-సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 డి అర్జునుడు,ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కె చైతన్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, ఆశ కార్యకర్తలు ఎస్.హేమలత, బి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

**ఇచ్ఛాపురం, ఆగస్టు 1(వార్త):** స్వర్ణ భారతీ విద్యా సంస్థలు చైర్మన్ చాట్ల తులసీదాసు రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం 50 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కౌన్సిలర్ ఆసి లీలా రాణి శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**ఇచ్ఛాపురం, ఆగస్టు 1(వార్త):** మున్సిపాలిటీ మండలం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వేకువ జామున 5 గంటల నుంచి పంపిణీ చేశారు. 21వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ళ జయదేవ్ యాదవ్ వార్డు లో సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాలీనా జగదీష్, ముడియా రంగా తదితరులు పాల్గొన్నారు. మండలం కేశుపురం సచివాలయం వెల్ఫేర్ ఆఫీసర్ ఉమాపతి, ఇంజనీర్ అసిస్టెంట్ విశ్వనాథం,విఆర్వో శంకర్, సర్వేయర్ గోపిలతో కలిసి కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ గ్రామాల వృద్ధులకు, వివాహిత మహిళలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావు, కామేశ్వర రావు, నరేంద్ర, నీలాద్రి, జి.భీమరాజు, పి.పురుషు, ఎం.జోగారావు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు బాస్ ఆకస్మిక తనిఖీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 1(వార్త):** జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్రెడ్డి గురువారం పురుషోత్తపురం చెక్పోస్ట్, ఔట్పోస్ట్తో పాటు టౌన్, రూరల్ పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో పోలీసులు హడలెత్తిపోయారు. ఆయన వెంట సీఐ ఇమ్మనియల్ రాజు, ఎస్ఐలు నాగిరెడ్డి లక్ష్మణ్, రాము ఉన్నారు.

## మొక్కలు నాటిన జెసిఐ సభ్యులు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 1(వార్త):** జెసిఐ క్లబ్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హెబ్రోన్ స్కూల్, సురంగి రాజా మైదానంలో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిల్లేసు, షణ్ముఖరావు, రాము, మధు కుమార్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.





## చురుగ్గా జనసేన సభ్యత్వ నమోదు

**జలుమూరు, ఆగస్టు 1 (వార్త):** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం పెద్ద ఎత్తున జలుమూరు మండలంలో నిర్వహించారు. పార్టీ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యువత జనసేనలో సభ్యత్వం తీసుకున్నారు. గత మూడు రోజులుగా ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు.

**భామిని:** మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షుడు రుంకు కిరణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మడపాన అనీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రూ.500 ఇచ్చి సభ్యత్వం పొందాలన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపడుతున్నారని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## 3న ఉచిత మెగా వైద్య శిబిరం

**పలాస, ఆగస్టు1(వార్త):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ చీఫ్ జస్టిస్ ఆదేశాల మేరకు ఈ నెల 3న లొత్తూరు, పెంటిభద్ర గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనట్లు పలాస జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ సర్వీస్ ఆథారిటీ చైర్మన్ యు.మాధురి తెలిపారు. అలాగే గిరిజన మహిళలకు ప్రొటక్షన్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అఫ్ ట్రైబల్ రైట్స్‌పై అవగాహన కల్పించనున్నామన్నారు.

## అత్యవసర విభాగాన్ని అందుబాటులో ఉంచండి



**మెళియాపుట్టి ఆగస్టు1(వార్త):** పాముకాటు తదితర అత్యవసర విభాగాలకి సంబంధించి టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అన్నివేళలా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన వసంత్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల మెళియాపుట్టి తదితర మండలాల నుండి ప్రజలు అత్యవసర, కొన్ని అనారోగ్య సమస్యలతో ఇక్కడికి వచ్చేవారికి టెక్కలి నుండి శ్రీకాకుళం ప్రభుత్వ హాస్పిటల్‌కి రిఫర్ చేస్తుండడంతో కొంతమంది ఇబ్బందులకు గురవుతున్నారని ఇదే విషయమై టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి గురువారం ఆకస్మికంగా సందర్శన చేసిన జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఇటీవల కాలంలో వ్యవసాయసాగు చేస్తున్న క్రమంలో రైతన్నలకు పాముకాటు తదితర ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో దగ్గర్లో ఉన్న టెక్కలి ఆసుపత్రికి వెళుతుంటే ఎక్కువ శాతం శ్రీకాకుళం రిఫర్ చేస్తున్నారని వాపోయారు. శ్రీకాకుళం వెళ్లే లోగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. టెక్కలి ఆసుపత్రిలో పాము కాటుకు సంబంధించిన ట్రీట్మెంట్ అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**హిరమండలం, ఆగస్టు1 (వార్త):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు అన్నారు. గురువారం ధనుపురం గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పొగిరి బుచ్చిబాబు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు, విద్యావేత్త తూలుగు తిరుపతిరావు మాస్టారు,సర్పంచ్ దారపు ఢిల్లేశ్వరరావు, ఎంజిఆర్ యువసేన అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్, నందిగాం సాయికృష్ణ పట్నాయిక్, ఎంపీడీవో స్వరూపారాణి పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413